మరో అతి భయంకరమైన ఆజ్ఞాతిక్రమం గూర్చి వ్రాయుచున్నాను దేవుని ఆత్మతో ఆలోచించండి. అదేంటంటే ఈ మధ్యన స్త్రీలు విపరీతంగా స్వస్థత ప్రార్థనలు, కూటములు నడిపిస్తూ శరీర రోగుల కొరకు నూనెరాసి ప్రార్థించుచున్నారు. ప్రార్థించిన నూనెను ఇంటికెళ్ళి త్రాగమంటున్నారు. దేవుని వాక్యంలోని ఆజ్ఞప్రకారంగా స్త్రీలు ఎట్టి పరిస్థితులలోను నూనె రాయకూడదు. వారెంతటి విశ్వాసులైనను, ప్రార్థనాపరులైనను, బోధకురాండ్రైనను, ఎంతమంది విశ్వాసులైన పిల్లలున్నను, ఎన్ని సంఘాలు కట్టి, నడిపిస్తున్నను ఏరోగి మీదనైనను (ఆత్మరోగమైనా) నూనె రాయకూడదు, నూనె సీసాలకోసం ప్రార్థించకూడదు. స్త్రీలు నూనెరాచి ప్రార్థిస్తే పరిశుద్ధాత్మచేత వ్రాయించిన వాక్యానికి విరుద్ధం గనుక, పరిశుద్ధాత్మకు వ్యతిరేకంగా మాట్లాడినట్లే వీరికి అనగా పెళ్ళికాని, పిల్లలు లేని పురుషులైనా, స్త్రీలైనా అందరికీ ఏ యుగంలోను పాపక్షమాపణ దొరకదని ప్రభువు చెప్పాడు (మత్తయి 12:32). ఇలా బైబిల్‌లో ఉన్నది చదువక, చదివినా గుడ్డితనంతో గుర్తించక పోయినట్లయితే నూనె రాసినవారు, రాయించుకొన్నవారు ఇద్దరూ గుడ్డివారుగా గుంటలో పడతారు. కాబట్టి క్రీస్తు స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘముగా చెలామణి అవుతున్న క్రైస్తవులారా, కాపరులారా, ఇకనైనా కళ్ళుతెరచి ఈ భ్రష్టత్వాన్ని, భ్రష్టులను సిలువ వేయబడిన క్రీస్తు బోధ ద్వారానే తరిమికొట్టండి (2తిమో.3:16,17, 4:1-4). క్రీస్తు బోధను తేని వారికి శుభమని (PRAISE THE LORD మన భాషలో వందనాలు, మరనాత, జైక్రీస్తు) చెప్పవద్దు (2 యోహాను 9,10,11) కొందరినైనా అగ్నిలోంచి లాగి రక్షించండి (యూదా 22,23, యాకోబు5:19,20, గలతీ. 6:1-5).

చివరగా కొబ్బరినూనె అని బైబిల్‌లో లేకపోయినా ఆ నూనెనే అపవాది ఎందుకు ప్రవేశపెట్టాడో తెలుసా? ప్రార్థన చేయనివారు కూడా మామూలుగా తగిలిన గాయాలు, పుండ్లుగా మారినపుడు, కాలిన గాయాలకు, శరీర పగుళ్ళు మొదలైన వాటికి కొబ్బరినూనె రాస్తే త్వరగా నయం అవుతుంది. కొబ్బరినూనెలో ఉన్న స్వస్తపరిచే గుణం వలన స్వస్థత దొరికితే సైతాను చేసే ఈ మాయ అర్థం కాకుండా ఉండి, వాడు చేసే బోధే కరెక్టని అమాయకులు నమ్మి మోసపోవడానికి ఈ పద్ధతిని ఎంచుకున్నాడు. ఇశ్రాయేలు దేశంలో దొరికే ఒలీవ నూనెలో కూడా ఎన్నో ఔషద గుణాలున్నాయనే సంగతి మరువకూడదు. ఈ మధ్య మన రాష్ట్రంలోని తూర్పు - పశ్చిమ గోదావరి, వరంగల్, మెదక్, అనంతపురం మొదలగు జిల్లాలోని స్వస్థతా వరాలున్న భక్తులు ఈ ప్రార్థించిన నూనెను అందరిపైనా ఒకేసారి స్ప్రే (జల్లడం) చేస్తున్నారు, వారు స్నానం చేసిన నీళ్ళను తలమీద, ఇంట్లో, పంటపొలాలమీద జల్లుతున్నారు. ప్రార్థన చేసిన నూనె ఒక్క చుక్కనీటి డ్రమ్ములో వేసి ఆనీటిని అందరిచేత త్రాగిస్తున్నారు. పవిత్రుడైన యేసురక్తాన్ని పంట పొలాల మీద, ఇంటి గోడలు, పొలిమేరలమీద జల్లమన్నాడా? ఘోరమైన వ్యాధి కలిగిన మనిషి హృదయపు గోడలను కడుక్కోమన్నాడా? బైబిల్‌ను పరిశోధించండి.

దేవుని వాక్యానికి ఎంతటి భయంకరమైన అన్యాయం జరిగిపోతుందో చూస్తున్నారా? పోనీ అన్ని శరీర రోగాలకు ఈ నూనె రాస్తే సరిపోయి సంపూర్ణ స్వస్థత దొరుకుతుందా? అపెండిసైటిస్ వస్తే నూనె రాయకూడదు, త్రాగకూడదు.



ఎంతటి రెవరెండ్లు, బిషప్స్, పోప్ అయినా 24 గం॥లో ఆపరేషన్ చేయాలి. గుండె వాల్వులు బ్లాక్ అయిపోతే బైపాస్/ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలి. యాక్సిడెంట్‌లో కాలో, చెయ్యో విరిగితే లోపల స్టీల్ రాడ్ వేసి కుట్లు వేయాలి, టి.టి. ఇంజక్షన్ చేయించుకోవాలి కాని కొబ్బరినూనె రాస్తే అతకదు. మధుమేహం (షుగర్) వ్యాధివస్తే పరిస్థితిని బట్టి అవసరమైతే రెండుపూటలా ఇన్సులిన్ ఇవ్వాలి కాని ప్రార్థించిన కొబ్బరినూనె ఇంజక్షన్ చేయకూడదు. బి.పి. (బ్లడ్ ప్రెషర్) ఉంటే శరీర వ్యాయామంతో పాటు, ఆహార నియమాలు పాటించి తీరాలి. ఇంకా కిడ్నీలో కాని గాల్ బ్లాడర్‌లోగాని రాళ్ళు వస్తే ఆపరేషన్ చేసి తీసేయాలి. ఇలా ఇంకా ఎన్నో రోగాలకు కూడా నూనె రాయకూడదు, తాగకూడదు. కాన్సర్ ముదిరినా, ఎయిడ్స్ రోగం వస్తే మందులు కూడా లేవు మరణమేగతి. శరీరరోగం పోవడంకోసం విశ్వసిస్తే రోగం ముదిరి మరణం సంభవిస్తే అది ఆత్మహత్య కిందికి వస్తుందేమోనని కూడా ఆలోచించాలి. మరియు రోగానికి తగ్గ స్పెషలిస్ట్ డాక్టర్ దగ్గరకెళ్ళాలి. అనగా కన్నుకోసం కంటి డాక్టర్, పంటికోసం పంటి డాక్టర్, గుండెకోసం గుండె స్పెషలిస్ట్ దగ్గరకెళ్ళాలి, కేన్సర్ కోసం కేన్సర్ స్పెషలిస్ట్ దగ్గరకెళ్ళాలి కాని కేవలం ఆర్.ఎం.పి., యం.బి.బియస్.ల చుట్టూ తిరిగి, నా రోగం ఏ డాక్టర్ బాగుచేయలేదని తప్పుడు సాక్ష్యం చెప్పకూడదు.

నూనె రాయమన్నది అనగా అభిషేకించమన్నది విశ్వాసంలో బలహీనపడిన రోగికి మరియు పాత నిబంధనలో, దేవుని ప్రజలను కాయువారికి (రాజులకు) యాజకులు అభిషేకించాలి. ఈ మర్మము తెలియనివారు మోసపోతూ, అనేకులను మోసపుచ్చుచున్నారు. ప్రకృతి, అందులో మందే (చెట్లు మొదలుగునవి) ముందు పుట్టినవి. ఆ తరువాతనే మనిషిని పుట్టించాడంటే దేవుని ప్రణాళికను గ్రహించి తీరాలి. ప్రకృతి నుండి తీయబడిన శరీరానికి రోగం వస్తే, ప్రకృతి నుండి తీయబడిన మందులేగతి. సరియైన మందులు ఇచ్చునట్లు సరిగా రోగ నిర్ధారణ చేసే జ్ఞానం డాక్టరుకు ఇవ్వమని ప్రార్థన చేయాలి. తీసుకొన్న మందులు హానిచేయకుండా సరిగ్గా పనిచేయునట్లు డోసు ప్రకారం వేసుకొనే ముందు ప్రార్థన చేయాలి. రోగులకు వైద్యుడవసరం (మత్తయి 9:12) అని ఆనాడే క్రీస్తు చెప్పాడు. హిజ్కియాకు రోగం వస్తే అంజూరపు పండ్ల ముద్ద ఆ పుండుకు కట్టవలెనని దేవుడే చెప్పాడు (యెషయా 38:21). తిమోతికి వచ్చిన కడుపు జబ్బు నిమిత్తం నీళ్ళే త్రాగక ద్రాక్షరసం వాడమన్నాడు (1తిమోతి 5:23). క్రైస్తవులు నమ్మిన దేవుడే అందరికి దేవుడు ఆయన పక్షపాతము లేనివాడు. యేసుక్రీస్తు అందరికి ప్రభువు. ఆయనను ఎవరు నమ్మినా, నమ్మకపోయినా ఈలోకంలో అందరి బాగోగులు చూడాల్సిన బాధ్యత వారిది అందుకే ఇప్పుడు అందరికి దేవుడే సృష్టించిన ప్రకృతిలోని మందుల ద్వారా ఆసుపత్రులలో స్వస్థత దొరుకుతుంది. ఆత్మీయ స్వస్థత మాత్రం క్రీస్తును నమ్మిన వారు మాత్రమే పొందుతారు (యాకోబు1:21-23, 1తిమో.4:8-10). మనిషి శరీరాలకు రోగాలొస్తాయని వాటికి మందు అవసరమని ముందే ఎరిగిన దేవుడు మానవునికన్నాముందే ప్రకృతిని కలుగజేసాడు.

మానవ దేహానికి అనేక సందర్భాలలో ఆకలి కూడా రోగమే గదా! ఈ రోగానికి నూనె తాగకూడదు, టైము ప్రకారం ఆహారమనే మందు వేసి తీరాలి. ఇంకా కంటి



చూపుకు కళ్ళజోడు మందు, కాలికి చెప్పులే మందు, ఒంటికి బట్టలు కూడా మందేనని ఆలోచిస్తే అద్భుతంగా ఉంటుంది. క్షయమైన శరీరం కాన్సర్‌తో గాని, ఎయిడ్స్‌తో గాని మరే రోగంతో చచ్చినా పునరుత్థానంలో అక్షయ శరీరానికి ఈ రోగాలుండవు. గనుక నిష్ప్రయోజనమైన శరీరానికి రోగమొచ్చి స్వస్థత దొరకకపోయినా పర్వాలేదు గాని నిత్యత్వానికి వెళ్ళవలసిన ఆత్మకు క్యాన్సర్ లాంటి పాపరోగాలు అంటకూడదు (1తిమోతి 5:24). శరీరరోగంతో చనిపోయినా విశ్వాసంతో ఉంటే లాజరువలె పరదైసు ఆతర్వాత క్రీస్తు రెండవ రాకడలో పరలోకం వెళుతాం గాని ఈ పాపరోగంతో చనిపోతే అధః పాతాళమేగతి. ఆత్మరోగాల స్వస్థత (రక్షణ) కోసమే క్రీస్తునాశ్రయించండి. స్వస్థత ప్రార్థనలు చేసేవారిలోనే కాదు నీలో, నీ సంఘంలో, నీ దేహంలో కూడా దేవుడున్నాడు. భయభక్తులతో నీవు ప్రార్థన చేసుకున్నా కూడా స్వస్థత పొందవచ్చు. అనేకులను పరలోకం కోసమే క్రీస్తు దేవుని కుమారుడని, లోక రక్షకుడని నమ్మమని ప్రకటించండి. ఏడువారాలు శరీర స్వస్థతకోసం, నూనె ప్రార్థనల కోసం భ్రష్టాత్మ అనుచరుల చుట్టూ తిరుగక, ఏడ్పును, పండ్లుకొరుకుటలోనికి, కటిక చీకటిలోనికి నీ ఆత్మ జారిపోకుండా వాక్యమనే నూనెతో నీ ఆత్మను వెలిగించుకో. పిట్టకథలు వినిపించి, పేరుపెట్టి పిలిచి, స్వస్థతల ముసుగులో పవిత్రమైన క్రైస్తవ్యాన్ని వ్యాపార కోణాల్లోకి మారుస్తున్న ఈ కపట బోధకులు మారునట్లు ప్రార్థించండి, ఈ కరపత్రాన్ని వారికిష్టంలేకపోయినా బోధకులందరికిని ప్రేమతో అందించండి. నీ అవసరం దేవునికుంటే ఎలాగైనా నిన్ను స్వస్థపరచి ఆయనే నిన్ను బ్రతికించుకుంటాడని మరచిపోకండి!

ఈనాడు మన సంఘాలలో జరుగుతున్న అనేకమైన సాతాను తంత్రాలను పసిగట్టే నిజమైన వాక్య సందేశాలను తెలుసుకొనుటకు, ఈ కరపత్రములో మీకు అర్థం కాని సంగతులను గాని, మీకు తప్పుగా అనిపించినా, నూనె ఎందుకోసం రాసి ప్రార్థన చేయాలో, ఇలాంటి అనేకమైన సందేహాలకు వాక్యానుసారమైన సమాధానం కోసం ఎళ్ళవేళలా ఈ క్రింది చిరునామాలో సంప్రదించండి, ఆత్మ జ్ఞానంతో అందరి మనో నేత్రాలను తెరిపించండి. అనేకులను విశ్వాసంలో బలపడమని ప్రకటించండి. దేవుని కృపా సమాధానములు మనకు తోడైయుండును గాక!

**Dr. JOHN BONKURI,** Director
**Institute of Bible Technology Hyd & Temples Meet Here Church**
Residence : H.No. 6-1-86/1, Balanagar, Hyderabad - 500 042., India
Ph : 040-23878030 Cell : 9440142887
e-mail : johnbonkuri@bhelhyd.co.in www.bibletechnology.org

**Bible College :** #06-264/13/1/5H, HAL Colony, Opp. Godavari Homes, Behind Suchitra Bus Stop, Chintal Post, Quthbullapur MCP, Hyd - 500 054, India

**for Free Bible Training** contact : **Bro. J. RAVI,** Admn. Officer - IBT, H.No. 7-1-38/1/33, BJR Nagar, Ameerpet, Hyd-16, Cell : 9440792192, 9959372221, 9440551149, 9849469229, 9346469921, 9849554106, 9441727357, 9247128962, 9963623438, 9866509138, 9490453041, 9441366391, 9394756180, 9949242423, 9346373553

**This Tract Sponsored by : Ch. Christopher, Yellandu, Khammam Dt. 9490094887**

నేటి దినములలో అనేక సంఘాలలో ఆదివారం నాటి ఆరాధనలలో గాని, సువార్త - స్వస్థత మహాసభల్లో గాని, మరీ ప్రత్యేకంగా శుక్రవారం లేదా శనివారం నాటి స్వస్థత ప్రార్థనా కూటములలో, స్వస్థతశాలల్లోను, స్వస్థత తోటల్లోను, ప్రత్యేకముగా ఏర్పాటు చేసుకొన్న 'పురము'లలోను ఎక్కడ చూసినా "నూనె రాచి" శరీర స్వస్థత కోసం ప్రార్థనలు చేయడం మరియు ప్రార్థించిన నూనె సీసాలిచ్చి మనలనే రాసుకోమనడం ఎక్కువయిపోయింది. తమ స్వంత సంఘాలపై, వారి కాపరులపై నమ్మకంలేక ప్రత్యేకమైన వాహనాలలో, బస్సులలో, రైలులలో ఈ స్వస్థతశాలలకు ఎంత దూరమైనా ఖర్చు పెట్టుకొని వెళుతున్నారు. కొన్ని సంఘాలలోని బోధకులే తమ సంఘస్తులను అక్కడికి వెళ్ళమని ప్రోత్సహించడం విచిత్రం. ఆరురోజులు వెళుతున్న తమ సంఘంలో దొరకని స్వస్థత ఒక్కరోజు ప్రార్థించే వారి మీద నమ్మకంతో ఏడువారాల వరకు వెళ్ళి రావడం అన్యాయం, అక్రమం అని ఎవరికి ఆలోచనే రావడంలేదు. తమ సంఘంలో ఉన్న క్రీస్తుకు, పరిశుద్ధాత్మలకు శక్తి లేదనే కదా వీరి ఆలోచన. నీలో, నీ సంఘములో, నీ చర్చిలో, నీ సేవకునిలో లేని దేవుడు, స్వస్థతలు, పరిశుద్ధాత్మలు అక్కడ ఎలా

# ప్రార్థించిన నూనె మహాత్మ్యం!?




ఉంటాయి అనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా అనేకమంది భ్రష్టాత్మ ముసుగులో పడుతున్నారు. ఇది ఒకరకంగా పరిశుద్ధాత్ముని దూషించడము అవునో కాదో ఆలోచించండి (మత్తయి 12:31-34).

కొందరు కొబ్బరి చెట్లకు కాసే కాయల్లో తీయటి నీటికోసం, చీడ-పురుగు పట్టిన పంటపొలాలమీద, పాలియ్యని ఆవులు - గేదెల మీద ప్రార్థించిన నూనె రాయడం, చల్లడం (పురుగులమందు స్ప్రే చేసినట్లు) విపరీతమయిపోయింది. మరికొందరు సమయము లేదని చెప్పుచూ మనుషుల మీద గూడా స్ప్రే చేసి కపట భక్తిని ప్రదర్శించి అమాయకపు క్రైస్తవులను, క్రైస్తవేతరులను దోచుకొంటున్నారు, క్రీస్తు నామాన్ని ప్రక్కనపెట్టి తమను తాము హెచ్చించుకుంటూ

దేవుని పేరుతోనే దైవద్రోహానికి పాల్పడుతున్నారు. ఇది ఎంతటి భయంకరమైన దయ్యముల బోధనో బైబిల్‌ను బట్టి ఆలోచించి వివేచిస్తేనే భయంకలుగుతుంది. కాని అనేకులు నేడు ఈ బోధ, కార్యక్రమముల యందే చాలా ఆసక్తి కనపరుస్తున్నారు (1తిమోతి 4:1). ఈ మాయా బోధకుల కుటీరములు, స్వస్థతశాలల వద్ద నూనె సీసాల వ్యాపారం జోరుగా సాగుతుంది. వైద్యశాల (ఆసుపత్రి)లలో గ్యారంటీగా వైద్యం దొరికి తీరుతుందనే దానికన్నా ఎక్కువ నమ్మకాన్ని కల్గించుటకే స్వస్థత శాల అని పేర్లు పెట్టుచున్నారు. మరికొందరైతే కేవలము శరీరం, దాని అవసరాలు, స్వస్థతలకోసమే 24 గంటల ప్రార్థనా గోపురాలను స్థాపించి ఉద్యోగాలిచ్చి / డబ్బులిచ్చి అనేకులచేత బలవంతంగా ప్రార్థింపజేస్తున్నారు, వారి సంఘాలకు మాత్రమే రమ్మని ఆహ్వానిస్తున్నారు, డబ్బును పంపమని మనీయార్డరు ఫారాలు ఇంటికే పంపిస్తున్నారు.

పైన వ్రాయబడిన పేరు చదువగానే కొందరికి ఈ కరపత్రాన్ని ఆతురతతో చదువాలని అనిపించవచ్చు, మరికొందరికి ఈ కరపత్రాన్ని చింపేయాలనో, పడేయాలనో అనిపించవచ్చు. అయితే ఒక్కక్షణం ఆలోచించి మీ బైబిల్‌ను తెరిచి ఇందులో వ్రాసినది వాక్యానుసారంగా ఉందో లేదోనని పరిశీలించి, పరిశోధించి చూచుకొనండి (2కొరింథీ 13:5, అపో.కా. 17:11) ఎందుకంటే మన రక్షకుడైన క్రీస్తు "మీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి" (మార్కు 4:24), ఎవడును మిమ్మును మోసపరచనియ్యకుడి (మత్తయి 24:4,23-25) అని ముందాగానే చెప్పి వ్రాయించాడు. పరిశుద్ధాత్మ ముసుగులో భ్రష్టాత్మ అయిన సాతాను తన అనుచరుల ద్వారా మోసము చేయు వరాలనిచ్చి గొప్ప గొప్ప సూచకక్రియలు, అద్భుతాలు చేసినట్లు చూపిస్తాడే తప్ప నిజంగా జరిగించడు అని మన బ్రతుకు పుస్తకమైన బైబిల్‌లో ముందుగానే చెప్పబడింది (మత్తయి 24:24, 2కొరింథీ 11:13-15). "ధర్మ విరోధ సంబంధమైన మర్మము ఇప్పటికే క్రియ చేయుచున్నది.... వానిరాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానా విధములైన సూచక క్రియలతోనూ, మహత్కార్యముల తోను, దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్న వారిలో సాతాను కనబరుచు బలమును అనుసరించియుండును" (2థెస్స. 2:8-12) అని పరిశుద్ధాత్ముని ద్వారా దేవుడు క్రీ.శ. సుమారు 54లోనే వ్రాయించాడు గనుక పై విషయాన్ని తప్పక ఆలోచించి తీరాల్సిందే ఎందుకంటే? మన విశ్వాసానికి సంబంధించిన అతి ప్రాముఖ్యమైన విషయాలలో ఇది ఒక్కటి.

అనేకమంది చదువురాని, చదువొచ్చినా బైబిల్ సరిగ్గా చదవటం చేతకాని క్రైస్తవులు ప్రార్థించిన నూనె అని అమాయకంగా అతి భక్తి, వినయములతో తీసుకుంటున్నారే గానీ సీసాలోని నూనెకోసం ప్రార్థన చేయాలా? చేస్తే ఎవరు చేయాలి? ఎందుకోసం చేయాలో బైబిల్ ఏమని చెప్పిందోనని వాక్యానుసారంగా ఆలోచించేవారు కాగడా పెట్టి వెతికినా కనపడటం లేదు. నూనె రాయమన్నాడే గాని దానిని ఎక్కడ రాయాలి? రోగమున్నచోట రాయాలా? నుదుటి మీద సిలువ గుర్తుగా రాయాలా? తలమీద రుద్దాలా? మరియు నీళ్ళలో కలుపుకొని తాగాలా? లేక డైరెక్టుగా నూనెను త్రాగమన్నాడా? ఏమని వాక్యంలో వ్రాయబడింది అనే కనీస ఆలోచన కరువైంది.



బైబిల్‌లో ఉన్నట్లు చేయాలి గాని, మన ఇష్టం వచ్చినట్లు చేయగూడదు కదా! అందుకే కొందరు మాయబోధకుల బోధలు లేక క్రియలనుండి నేటితరం, రాబోయే తరాలనైనా కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను. దీనిని అనేకులకు ప్రకటించి మనవంతు ప్రయత్నం చేస్తూ జీవకిరీటాన్ని పొందుదాం.

"మీలో ఎవడైనను రోగియై ఉన్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపించవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనెరాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని **"స్వస్థపరచును."** ప్రభువు అతనిని లేపును. అతడు పాపము చేసిన వాడైతే పాప క్షమాపణ నొందును (యాకోబు 5:14-16).

"The Prayers of the Faith shall SAVE the Sick (English NKJV)"

పై వాక్యభాగంలో ఉన్నది రోగి అని, ఆ రోగము పాపరోగమని, పాప రోగానికి స్వస్థత అనగా రక్షణ అని ఆలోచించడం చేతగాని దొంగబోధకులు దానిని శరీర స్వస్థతగా భ్రమింపజేసి అనేకులను మాయచేస్తున్నారు. ఇంగ్లీషు, గ్రీకు బైబిల్‌లో వెదికితే 'రక్షణ' అని స్పష్టంగా ఉన్నది. అనగా తెలుగు బైబిల్‌లో విశ్వాస సహితమైన ప్రార్థన ఆరోగిని **"రక్షించును"** అనే తర్జుమాకు బదులు **"స్వస్థపరచును"** అనే తర్జుమాలో జరిగిన పొరపాటుకు ఇన్ని స్వస్థతశాలలు వెలిసి క్రీస్తు బోధను చెరిపే భిన్నమైన బోధలు వచ్చాయి. పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు, పూర్ణాంగీకారమునకు యోగ్యమునైయున్నది." (1తిమోతి 1:15) అనే వాక్యమును గుర్తుచేసుకొని అయినా దీనిని సరిచేసుకోలేక పోయారు. బైబిల్‌లో దేవుడు చెప్పిన మాటలను ఆలోచిస్తే (2తిమోతి 2:7) దేవుడే మనకు అందరికి వివేకమిస్తాడని మరచిపోయారు. మనకళ్ళముందు జరుగుతున్నాయని చెబుతున్న ఈ మాయా తతంగాన్ని గూర్చి ఇంకా కొంచెం వివేకంతో చర్చిద్దాం.

నూనెరాసి ప్రార్థన చేయవలెను అని ఉన్నది మాత్రం నిజం. అయితే ఆ నూనెను ఎక్కడ రాయాలి. నూనె రాయడం అంటే అర్థం ఏమై ఉన్నది. ఆ నూనె కూడా కొబ్బరినూనె అనిగాని, ఒలీవనూనె అని గాని బైబిల్‌లో లేదు కదా. మరి ఏ ఆధారంతో ఈనాడు కొబ్బరినూనెను రాయటం లేక త్రాగించడం లేక మీద చల్లటం చేస్తున్నారో అభిషేకింపబడ్డానని చెబుతున్న ఈ బోధకులు. దేవుని వాక్యంలో ఉన్న లేఖన భాగాన్ని మరోసారి జాగ్రత్తగా, లోతుగా ఆత్మచేత పరిశీలిద్దాం. ఎందుకంటే దేవుడు చేయమన్నట్లు చేయకపోతే ఆనాడు మోషే (సంఖ్యా. 20:1-13)ను, సౌలు రాజును (1సమూ. 15) శిక్షించినట్లు మనల్ని కూడా శిక్షిస్తాడని మరువవద్దు అపొ. పౌలు తన తోటి జతపనివాడైన త్రోఫీము శరీరరోగియై ఉంటే అతన్ని నిలెతులో వదిలి వచ్చాడే గాని, నూనెరాసి/త్రాగించి ప్రార్థన చేయలేదు (2తిమో. 4:20).

"మీలో ఎవడైనను రోగియై ఉన్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపించవలెను". సంఘంలో రోగియైనవాడు తమ సంఘపెద్దలను ఇంటికి



పిలిపించుకోవాలి గాని అతడు సంఘపెద్దల వద్దకు వెళ్ళకూడదు. అతని సంఘపెద్దలే రోగియై ఉన్న తమ సంఘస్థుని ఇంటికి వెళ్ళాలి. అయితే బైబిల్ ప్రకారంగా సంఘపెద్దలకు కొన్ని అర్హతలున్నాయి. నేటి సంఘాలలో డబ్బున్నవారిని, పెద్ద పెద్ద హోదాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులను, పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులను, కాంట్రాక్టర్లను, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఐ.పి.యస్., ఐ.ఎ.యస్.లను సంఘపెద్దలుగా ఎంపిక చేసుకొంటున్నారు. వాక్యప్రకారంగా సంఘపెద్దలుగా ఉండటానికి మేము అర్హులమా కామా అని వారు కూడా ఆలోచించడము లేదు. అర్హతలు లేకుండా అధ్యక్షులుగా ఉండటం పరిశుద్ధాత్మకు వ్యతిరేకంగా చేస్తున్న మరణకరమైన పాపంగా ఎవరూ పరిగణించడంలేదు. బైబిల్ ప్రకారంగా పెద్ద అనగా "ఏకపత్నీ పురుషుడు, విశ్వాసులైన పిల్లలు అనగా క్రీస్తులోనికి బాప్తీస్మం పొంది తండ్రికి సేవలో సహకరించేవారు మరియు ఒక్కరికన్నా ఎక్కువమంది పిల్లలు గలవాడు, నిందారహితుడు, అతిధి ప్రియుడు.... తాను హిత బోధ విషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడు వారి మాట ఖండించుటకును శక్తిగల వాడగునట్లు, ఉపదేశము ననుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టువాడై యుండవలెను." (తీతు 1:5-9, 1తిమోతి 3:1-7).

ఇలాంటి అర్హతలున్న సంఘపెద్దలను కనీసం ఇద్దరిని (ఒక్కరిని కాదు) పిలువవలెను. వారు ప్రభువు నామమున "అతనికి నూనెరాసి" అతనికొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాస సహితమైన (పెద్దలకున్న విశ్వాస పరిమాణాన్ని బట్టి మాత్రమే) ప్రార్థన ఆ రోగిని స్వస్థపరుచును. బైబిల్‌లో శరీర రోగమైతే ఆ రోగి విశ్వాసాన్ని బట్టి స్వస్థతపరచబడ్డారు. ఆత్మరోగం / పాపరోగం అయితే ప్రార్థించే వారి విశ్వాసాన్ని బట్టి స్వస్థపరచబడతారనే విషయం గమనించాలి. మీలో ఎవడైనను రోగియై ఉన్నాడా? అంటే ఆ సంఘంలోని వాడని మాత్రమే అర్థమిచ్చుచున్నది గదా! క్రైస్తవుడు కాని వారికి కూడా నూనె రాస్తున్నారు అంటే బైబిల్ సరిగ్గా అర్థం కాలేదన్నమాట. ఇప్పుడు జరుగుచున్న బోధను ఒక్కసారి ఆలోచించండి (2తిమోతి 2:7, మార్కు 4:24) పైన చెప్పబడిన సంఘపెద్దల కోసం ముందు వెదకండి. నేడు మన మధ్యన ఉన్న సంఘాలలో కాగడాపెట్టి వాక్యప్రకారం వెతికితే ఒక్కడు కూడా ఇలాంటి సంఘపెద్ద కనిపించటం కష్టంగా ఉంది. జీవముగల దేవుని సంఘం నిర్జీవమై ఎంతటి భయంకరమైన విశ్వాస స్థితిలోనికి వెళ్ళిందో ఆలోచిస్తే భయం వేస్తుంది. ఇదంతా సాతాను చేస్తున్న భిన్నమైన బోధయని, సాతాను తంత్రమని, కారణాలు చెబితే దేవుడు సహించడని ఇప్పటికైనా ఈ నూనె రాసే బోధకులు, రాయించుకునే విశ్వాసులు గ్రహించకపోవడం బహు శోచనీయం.

ఈరోజుల్లో అనేకచోట్ల జరుపబడుతున్న స్వస్థత సభలలోను, శుక్ర లేదా శనివారపు కూడికలైన స్వస్థత ప్రార్థన/ఆరాధనలలోను నూనె సీసాలకోసం ప్రార్థన చేసి ఇవ్వగా రోగులకు సంపూర్ణ స్వస్థత జరుగుతుందో లేదో అనికూడా పరిశీలించాలి. వైద్యశాలల్లో జరిగినట్లుగా జరుగడం లేదు. ఆ స్థలంలో కొద్దిసేపు మాత్రమే స్వస్థత జరిగినట్లు అనిపిస్తుంది. ఎందుకంటే కొద్దిగా మన మనోబలం (విల్‌పవర్) పెరిగినపుడు



శరీరంలో జరిగే రసాయనిక చర్యలవలన మరియు బోధకుడు మాటిమాటికి గట్టిగా చెప్పే హిప్నాటిజం లాంటి చర్యలవల్ల కొద్దిసేపు బాధ నివారణ కలుగుతుంది. అంతేగాని పర్మనెంటుగా రోగం తీసివేయబడడంలేదు. వాస్తవం తెలుసుకోవాలన్న ఆశకల్గిన వారు సభలలో స్వస్థత దొరికిందని సాక్ష్యమిచ్చిన వారి ఇంటికి వెళ్ళి వాకబు చేయండి. అప్పుడు నిజం తెలుస్తుంది. బైబిల్లో చూస్తే విశ్వాసం లేని వారికి కూడా స్వస్థత దొరికింది ఒకసారి స్వస్థపడ్డవారికి విశ్వాసం పోయినా కూడా తిరిగి ఆరోగం ముదరలేదు (లూకా 17:11-18). ఇప్పుడున్న స్వస్థతశాలల్లో జరుగుచున్న తంతు అంతా సాతాను చేస్తున్న మాయాజాలం (2థెస్స. 2:9-12). ఎందుకంటే ఈ అబద్ధికులు పేరుపెట్టి పిలిచే ప్రక్రియలో సూచకక్రియలు లేదా అద్భుతాలు చేసినట్లు కనబరిచెదరు (మత్తయి 24:24) అనగా ఆ క్షణంలో చేసినట్లు, జరిగినట్లు చూపెడుతున్నారు, అందుకే వెంటనే సాక్ష్యం చెప్పమని వత్తిడి చేస్తారు. నిజంగా స్వస్థత చేయరు అని వాక్యమే చెబుతుంది గదా! ఫలానా భక్తుడి చేత ప్రార్థన చేసిన నూనె వాడితే అన్ని రోగాలు పోతాయని ముందుగానే వారి శిష్యుల ద్వారా విపరీత ప్రచారం చేయిస్తారు.

మరో అద్భుతమైన సంగతి చెబుతాను జాగ్రత్తగా చదివి మీ చేతిలో ఉన్న బైబిల్లో అలాగుందో లేదో చూసుకోండి. సంఘపెద్దలు నూనెరాచి ప్రార్థన చేయాలని దేవుడు వ్రాయిస్తే నేడు సంఘకాపరులు, సువార్తికులనబడే బోధకులు/ బోధకురాండ్రు మాత్రమే నూనెకోసం ప్రార్థనలు చేస్తున్నారు. ఎక్కడా సంఘపెద్దలు నూనె రాసి ప్రార్థన చేసిన దాఖలాలు కనబడుటలేదు. మరియు నూనె రాచిన తర్వాత ప్రార్థన చేయమని చెబితే ప్రార్థించిన నూనెను రాస్తున్నారు, ఓపిక లేక ఇంటికెళ్ళినాక ఆరోగినే తమ రోగగ్రస్తమైన చేతులతో రాసుకోమంటున్నారు లేదా త్రాగమంటున్నారు. చీడపట్టిన పంటపొలాల మీద జల్లమంటున్నారు. మరికొందరు వారి వ్యాపారాభివృద్ధికోసం ప్రార్థించిన నూనెను రకరకాల వ్యాధుల పేర్లతో పార్శిల్స్ చేసి ఇంటికే పంపుచున్నారు. ఇది క్రీస్తు సువార్తను చెరుపగోరే భిన్నమైన సువార్తయని లోతుగా/వాక్యానుసారంగా ఆలోచిస్తేనే గ్రహించగలము. సంగతులను పైపైననే చూస్తే ఈ మోసాన్ని పసిగట్టలేము. ఈ సభల్లో, స్వస్థతశాలల్లో నూనె రాసే వాడిని, రాయించుకొనే వాడిని చూడండీ వారిద్దరిదీ ఒకే సంఘం కాదు, ఒకే ఊరు, ఒకే ప్రాంతం, ఒకే భాష కూడా కాదు. నూనె రాసేవాడు ఏ సంఘానికి పెద్దో అనే విషయం కూడా తెలియదు కదా! పైగా నూనె రాసేవారికి పెళ్ళి అయిందా? ఒకే భార్య ఉందా లేక ఇద్దరు, ముగ్గురు భార్యలున్నారా? వారికి కనీసం ఇద్దరు విశ్వాసులైన పిల్లలున్నారా? అని కూడా ఆలోచించడంలేదు. పెళ్ళికాని వారు ఎంతటి విశ్వాసులైనా బోధకులైనా నూనె రాయకూడదు. పెళ్ళి అయినా, బాప్తిస్మం తీసుకున్న పిల్లలులేని వాడు సంఘపెద్దగా ఉండకూడదు. ఇది దేవుని ఆజ్ఞ అని మరచి పోకూడదు. ఈ మధ్య డబ్బులెక్కువై, చర్చిలెక్కువై ఎవరుపడితే వారు బిషప్ అనే బిరుదుతో ఊరేగుచున్నారు. బిషప్ అనగా పెద్ద లేదా అధ్యక్షుడు అని మన భాషలో అర్థము కాబట్టి జాగ్రత్త సుమా! (యాకోబు 3:1,2).